[౩] సుభాష్ బోసుగారి నిర్బంధమునకు [illegible] కలిగినట్లు తెలుపు తీర్మానమును కూడ అధ్యక్షుడే ప్రతిపాదించెను. తీర్మానమును గూర్చి ఉపన్యసించుచు జవహర్లాలుగారు వ్యక్తిస్వాతంత్ర్యమును రక్షించవలెనని [illegible] పలువురు ప్రభుత్వమునందు ప్రధానవ్యక్తిస్వాతంత్ర్యమును [illegible] ఇది [సుభాసుగారి అరెస్టు] వ్యక్తము చేయగలదు. ఎడతెగని నిర్బంధములవలన [illegible] ములుకూడ ప్రతిఘటించుచు మార్గము [illegible] ప్రభుత్వమువారు [illegible]." అని హెచ్చరిక [illegible]. ప్రభుత్వమువారి హెచ్చరికను లక్ష్యముచేయక దేశమునకు [illegible] జవహర్లాలుగారికి ముందుగా [illegible] జవహర్లాలుగారు త్వరపడవలదని మొదట జవాబిచ్చిరట. కాని మరల ఆలోచించుకొని సాధ్యమైనంత త్వరలో రమ్మని [illegible]. అజాబు చేరకముందే బోసుగారు [illegible] నుండి [illegible] దేరినట్లు [illegible] సందితము సూచించెను.

తీర్మానము ఆమోదించబడెను

(౪) [illegible] స్వాతంత్ర్యము నశించుటకై ప్రభుత్వమువారు [illegible] చర్యలు [illegible] ములను [illegible] తీర్మానమును ఢిల్లీలో కార్యనిర్వాహక సభవారు [illegible]. దానికి [illegible] చిన్న విషయముచేర్చి జవహర్లాలుగారు ప్రతిపాదించిరి. [illegible] శాసనము, [illegible] శాసనము." — ఈరెండు [illegible] ప్రయోగించుటయే అసమ్మతి తెలుపుచున్నది.

తీర్మానము ఆమోదించబడెను

(౫) కాంగ్రెసులో సామాన్యజనము [illegible] అధికముగా నెన్నుకొనగా కాంగ్రెసు వ్యవహార నిర్ణయమందు తమ అధికారమును వినియోగించునట్లు చేయుటకును, కాంగ్రెసు కార్మిక కర్షక సంఘములతో ఇప్పటికంటె ఎక్కువ దగ్గర సంబంధముండునట్లు చేయుటకును, భారతదేశ స్వాతంత్ర్యాభిలాషులును, సామ్రాజ్య తత్వ విరోధులును అందరును ఒకటై పనిచేయుటకును — తగిన ఏర్పాటుల విధముల సూచించుటకై బాబు రాజేంద్రప్రసాదు, జయరాందాస్ దౌలత్ రాం, జయప్రకాశ్ నారాయణగార్లతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయు తీర్మానమును ఆచార్య కృపాళనిగారు ప్రతిపాదించిరి. ఈ కమిటీవారు ౧౯౩౬ [illegible] లోగా స్థాయిసంఘమునకు తమ నివేదిక అర్పించవలెను. అంతట రాష్ట్రీయ కాంగ్రెసు సంఘముల అభిప్రాయములకై ఆ నివేదిక పంపబడును.

ఆ అభిప్రాయములనుబట్టి స్థాయిసంఘము వారు తీర్మానముచేసి ఆ తీర్మానమును రాబోవు సంవత్సరపు కాంగ్రెసుకు తెలిపెదరు.

సోషలిస్టుల ప్రతిఘటన

ఈ తీర్మానముపై తలవని తలంపుగా దిగ్భ్రాంతులగు నాయకులనుండి తీవ్రమైన పరస్పర ప్రతికూలాభిప్రాయములుగల ఉపన్యాసములు

౧౦ వ పేజీ చూడుడు.

లక్నో కాంగ్రెసు విషయ నిర్ణయ సంఘ సమావేశము

(౧ వ పేజీ తరువాయి.)

[illegible] ను. ఈ సంస్థాపన యొక్క పట్వర్ధన [illegible] లో కార్మిక కర్షక సంఘములకు ప్రాతినిధ్యమును కల్పింపవలెను. [illegible] సభలో ప్రారంభమయ్యెను. ఇది సోషలిస్టుల సవరణ. ఈ సూచన జవహర్లాలు గారికి అంగీకారమే యుండెను. కాని అధిక సంఖ్యాకులకు సమ్మతము కాలేదనిపించె. [illegible] సవరణను [illegible] కాంగ్రెసు సోషలిస్టులు సమర్థించిరి. స్వామి సహజానంద, కమలాదేవి ఛటోపాధ్యాయ, శ్రీ [illegible] స్వామి సంపూర్ణానందగార్లు, కార్మిక కర్షకులు తమ కష్టనిష్ఠురములను కాంగ్రెసు సభద్వారా చెప్పుకొనవలెను అని చెప్పిరి. కాంగ్రెసు సభవారె కార్మిక కర్షక సంఘములను ఏర్పాటుచేసి వాటి ప్రతినిధులు కాంగ్రెసు స్థాయిసంఘములో నుండునట్లు చేయవలెనని కోరిన వారనిరి. ఈ సవరణ నామోదించినచో కాంగ్రెసు సభవారు తమ విషయమై విచారించుచున్నారని కార్మిక కర్షకులు సంతోషపడుదురని నొక్కి పలికిరి. సవరణను ప్రతికూలముగ ఉపన్యసించిన వారలలో నారిమన్, అవినాశిలింగం చెట్టి, జయరామదాసు దౌలత్‌రాం, బాబు రాజేంద్రప్రసాదు, ఆచార్య కృపాలాని గార్లు ముఖ్యులు. నారిమన్ గారు సవరణ నామోదించు ఏర్పాటు కొరకు తగిన సమయము రాలేదనిరి. కమలాదేవి ఛటోపాధ్యాయగారు ఎంతకాలము సమయము రాలేదని యాక్షేపించుట అని వ్రాశాడిరి. రాజేంద్రప్రసాద్‌గారు ఇప్పుడుండు పద్ధతిని అన్ని తెగలవారును చెడుటకు వీలుండగా కార్మిక కర్షక సంఘములకు ప్రత్యేక ప్రాతినిధ్యము నొసగుటచే వారి ప్రాబల్యము హెచ్చును. ఇంతటి సాధ్యాసాధ్యములవిచారించకయే విశేషగా కార్మిక కర్షకులకు ప్రత్యేక ప్రాతినిధ్య మొసగవలెనని సవరణ కట్టుబాటు చేయుచున్నది గనుక దానిని ఆమోదించుటలో జాగ్రత్తయని హెచ్చరించిరి ఇపుడే ప్రత్యేక ప్రాతినిధ్యమంగీకరించి తీరవలెనని సవరణ కోరుటలేదనియు, అవిషయమై విచారణ చేయవలెనని మాత్రమే అది సూచించుచున్నదనియు జవహర్లాలుగారు తమయభిప్రాయము తెలిపిరి. కార్మిక కర్షకులు ఇప్పుడు తమలోనుండి గాక యితరులను తమ ప్రతినిధులుగ నెన్నుకొనుచున్నారు. ఇందువల్ల కార్మిక కర్షకులపై ఇతరుల ఆధిక్యత హెచ్చుచుండ [illegible]. అది తొలగుటకే ఈసూచన చేయబడినదని సంపూర్ణానంద గారనిరి. బాబు పురుషోత్తందాస్ టాండన్ గారు ఇట్టిసూచనలు చేయువారు కార్మిక కర్షక సంఘముల నేల అవిధముగ హెచ్చరించక [illegible] పోవుదారే నని ఎద్దేవా చేసిరి. జయరాం దాసు దౌలత్‌రాంగారును సాంఘిక వాదుల వల్లనో కార్మిక కర్షక జనులకు ప్రత్యేక ప్రాతినిధ్య మివ్వబడునని ఎత్తి పొడిచిరి. ఈ ఎత్తిపొడుపునకు సోషలిస్టు సభ్యులు అత్యంతయు అప్రస్తుత ప్రసంగమని యాక్షేపించిరి గాని మరేమియు లేదు. తుదకు పట్వర్ధనుగారి సవరణ ౧౨౫ -౧౬౬ ఓట్లతో నిరాకరించబడెను. కార్యకారిణీ సంఘమువారి తీర్మానము విచారిత కార్యకారిణీసంఘము ద్వారా స్థాయిసంఘమునకర్పించబడవలెనను చిన్న మార్పుతో ఆమోదించబడెను.

విదేశాంగ శాఖ

అంతట సభవారు ఫలాహారముకొరకు లేచిపోయిరి. మరల వచ్చినతర్వాత కాంగ్రెసుకు విదేశాంగశాఖ యొకటి ఉండవలెనను విషయమును గూర్చి కార్యకారిణీసంఘమువారు గావించిన తీర్మానము చర్చలేకయే ఆమోదించబడెను. ఈ తీర్మానము కాంగ్రెసు తన కార్యకారిణీ సంఘము ద్వారాను, జనరల్ సెక్రెటరీ ద్వారాను, యింకను ఈ విషయమున ప్రత్యేకముగా నియామకంబు చేయబడిన యుద్యోగుల ద్వారాను విదేశముల లోని భారతీయులతోను, ఇతరుల అంతర్జాతీయ కార్మికకర్షక సంస్థలతోను సంబంధములేగింటిము లోని కావాడుకొనవలెనని కోరుచున్నది.

ప్రపంచశాంతి మహాసభ

రొమెయిన్ రోలెండు గారు జనీవాలో రాబోవు సెప్టెంబరులో జరుగనున్న అఖిల ప్రపంచశాంతి మహాసభకు ప్రతినిధులను పంపవలసినదని కాంగ్రెసుకు లేఖ వ్రాసియుండిరి. దానినిగూర్చి ఆలోచించి ప్రజాతంత్ర స్వాతంత్ర్యము ఉండవలెనను సిద్ధాంతముపై శాంతిని స్థాపించుటకు కృషి చేయుచున్న ఈ మహాసభకు కాంగ్రెసువారు హృదయపూర్వకముగా తోడ్పడగలరనియు, ప్రతి జాతికిని స్వాతంత్ర్యము సిద్ధించుటవల్లను, యుద్ధకారణములు తొలగించుటవలనను ప్రపంచమున నిజమగు శాంతి ఏర్పడగలదనియు అభిప్రాయముగల తీర్మానమును చేసియుండిరి. ఆతీర్మానము ఏకగ్రీవముగా నామోదించబడెను.

యుద్ధములో పాల్గొనగూడదు

సామ్రాజ్య భారతీయులు తమకు నష్టకరము కాము లాభకరమునుగా తోచినచేలప్పు యుద్ధములో పాల్గొనరాదు అని చేసేయుటకు హెచ్చరిక జేయు తీర్మానమును జవహర్లాలు గారు చర్చకుపెట్టిరి. సామ్రాజ్య తృష్ణచే ప్రేరితము లయిన దేశముల కేకములు అవలంబించుచున్న ప్రవర్తనము త్వరలో గొప్పయుద్ధము రావచ్చునని సూచించుచున్నదనియు, అట్టియుద్ధములో ఇంగ్లండు తరపున ఇండియా యుద్ధములో చేరవలెనని కోరుట సహజమనియు, అట్టియుద్ధములో ఇండియాకు నష్టకరమనియు ఆతీర్మానము సూచించుచున్నది. సోషలిస్టు నాయకురాలగు శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ గారు ఆతీర్మానమునుగురించి ఉపన్యసించుచు, సోషలిస్టు పక్షమువారు చాలకాలమునుండి ఇట్టితీర్మానము కాంగ్రెసుచేత ఒప్పింపజేయుటకు విశ్వప్రయత్నములు చేసి విఫలులైనతర్వాత ఇపుడు కార్యకారిణీ సంఘమువారు స్వయముగ నిట్టితీర్మానమును గొనివచ్చినందుకు సోషలిస్టులు సంతోషములు చెలిరి. సోషలిస్టులు ఈ తీర్మానమునకు సవరణ చేయుటయు ప్రతిపాదించకయే ఆమోదింతురనిరి. కాని తీర్మానములో లేని పెంపెంపులను సోషలిస్టులు చెప్పదలచిరమదు, కమలాదేవిగారు (౧) ఈ తీర్మానము యొక్క భావమును దేశమందంతటను విస్తృతముగా ప్రచారము గావించవలెననియు, (౨) యుద్ధము సంభవించుచో, దానివల్ల భారతీదేశము యెంతలాభము రాబట్టుకొనుటకు వీలున్నదో అంతి లాభమును రాబట్టవలెననియు. సామ్రాజ్య తృష్ణగల ఇంగ్లండు తన అవసరములకొరకు యుద్ధములో భారతీయుల ధన ప్రాణములను వినియోగించకుండ ముందుగా దేశములో ప్రచారము చేయుట అవసరమనియు చెప్పిరి. తీర్మానము ఏకగ్రీవముగ నామోదించబడెను.

విదేశ భారతీయుల కడగండ్లకై విచారము

విదేశములలో భారతీయుల గౌరవమునకును, వ్యక్తిస్వాతంత్ర్యమునకును, ఆస్తి హక్కులకు కలుగుచున్న భంగమునకై విచారపడుచు, ఈవిషయములో ఆయాదేశముల ప్రభుత్వములును, ఇంగ్లాండు ప్రభుత్వమును పూర్వముచేసియుండిన వాగ్దానములు నిర్వహించనందుకు విచారించుచు, అబాధితులగు భారతీయులయెడ సానుభూతి ప్రకటించు తీర్మానము ఏకగ్రీవముగా నామోదించబడెను. ఆభారతీయుల కష్టములు తీర్చుటకు కాంగ్రెసు సర్వశక్తుల సాయము చేయగలదని తీర్మానములో వాగ్దానముచేయ గలదు.

౧౧ వ పేజీ చూడుడు.

న్యాయవాదులతరఫున

౧౩౪౬, ౧౩౪౭ ఫసలీల కొరకు శాసన సభా సభ్యుల ఎన్నికలు

గడచిన ఎన్నికలపరిమితి ఆబాన్ నెల ౧౩౪౫ ఫ. అంతములో ముగిసిపోవును. రాబోవు రెండుసంవత్సరములకొరకు ఇద్దరు న్యాయవాదుల ఎన్నిక జరుగుట అవసరమైయున్నది. ఇట్టి ఎన్నికలుకూడ ఆబాన్ నెల ౧౩౪౫ ఫ. ఆఖరువరకు జరుగును. ఈ ఎన్నికలకై క్రింది సంతకముచేసిన మేము

మౌల్వి అబ్దుల్లాపాషా, బి.ఏ.ఎల్ ఎల్.బి., హైకోర్టు వకీలు
పండిత వేంకట రంగారెడ్డి, హైకోర్టు వకీలుగారలు

తగినవారలని విశ్వసించుచున్నాము. కావున తమ అమూల్యమగు అభిప్రాయముల నొసంగి వారల నెన్నుకొని తమ సోదరబృందముయొక్కయు, దేశముయొక్కయు సేవకై వారిల కవకాశము కలిగించుటకై న్యాయవాదసోదరులందరిని ప్రార్థించుచున్నాము.

౧. దిక్‌బహదర్ ఎస్. అరవముదు అయ్యంగారు, ఎం.బి.ఇ., బి.ఏ. బి.ఎల్.	౧౭. బాలాప్రసాద్ హైకోర్టువకీలు
౨. మొహమ్మదు మైజుద్దీన్ అడ్వొకేట్	౧౮. గణపతిరావు దేశపాండ్యా ,,
౩. గోపాలరావు బోరు ... ప్రకర్ అడ్వొకేట్	౧౯. ఖాజీమొహమ్మదు ఫయ్యాజుద్దీన్ ,,
౪. కాశీనాథరావు వైద్య, ఎం. ఏ, ఎల్. ఎల్. బి. అడ్వొకేట్	౨౦. అబ్దుల్ ఖవీ ,,
౫. ఉబాదాసరావు అడ్వొకేట్	౨౧. మనోహర్‌ప్రసాద్ బి ఏ.ఎల్.ఎల్.బి.
౬. మీరా అహమద్ అలీఖాన్ అడ్వొకేట్	౨౨. దామోదరరెడ్డి బ్యారిస్టర్ అట్‌లా
౭. రామచంద్రనాయక్, ఎం. ఏ., బ్యారిస్టర్ ఎట్‌లా	౨౩. గోవిందరావునానల్ హైకోర్టువకీలు
౮. మొహమ్మద్ రఫీఉద్దీన్ జునేది అడ్వొకేట్	౨౪. సయ్యదుఖమర్ హసన్, ఎం. ఏ., ఎల్.ఎల్.బి. హైకోర్టువకీలు
౯. మొహమ్మదు ఖలీలుజమాన్ సిద్దిఖీ బ్యారిస్టర్ అట్‌లా	౨౫. మీరా అక్బరుఅలీఖాన్ బి. ఏ. ఎల్.ఎల్.బి. బ్యారిస్టర్ అట్‌లా
౧౦. మహమూదుఅలీ చేలపూరి అడ్వొకేట్	౨౬. బి. రామకృష్ణారావు బి. ఏ. ఎల్.ఎల్. బి. హైకోర్టువకీలు
౧౧. శ్రీపతిరావు, బి. ఏ, ఎల్.ఎల్.బి. అడ్వొకేట్	౨౭. వినాయకరావు కోరట్కర్ బి. ఏ., బ్యారిస్టరు అట్‌లా
౧౨. సయ్యదు సఈదుల్ హసన్ రజ్వీ హైకోర్టువకీలు	౨౮. జనార్దనరావు హైకోర్టువకీలు
౧౩. సయ్యదు సిరాజుల్ హసన్ తిరుమజీ హైకోర్టు వకీలు	౨౯. గోవిందరావు గంగాఖేడ్కరు, బి.ఏ.ఎల్.ఎల్.బి. హైకోర్టువకీలు
౧౪. ఎం. హనుమంతరావు హైకోర్టువకీలు	౩౦. శ్రీనివాసరావుశర్మ బి. ఏ. బ్యారిస్టరు అట్‌లా
౧౫. రామాచారి	౩౧. ప్రతాపరెడ్డి, బి. ఏ., బి. ఎల్. హైకోర్టువకీలు
౧౬. ఎం. లక్ష్మీనరసయ్య	౩౨. ఎం. రామచంద్రరావు ,,
	౩౩. మొహమ్మదువసీ
	౩౪. జహాంగీరుఅలీ బి.ఏ.ఎల్.ఎల్.బి. హైకోర్టు వకీలు

లక్నో కాంగ్రెసు విషయ నిర్ణయ సంఘ సమావేశము

౧౦వ పేజి తరువాయి.

నియమావళిలో మార్పులు

తర్వాత సభవారు నియమావళిలో మార్పులనుగూర్చి చర్చించిరి. [౧] ఇకముందు కాంగ్రెసు సమావేశము డిసెంబరులో జరుగవలెనని మార్పును ప్రతికూలురులేకయే ఆమోదించిరి. ఈమార్పుయొక్క ఆవసరమును తెల్పుచు పట్టాభిసీతారామయ్యగారు కాంగ్రెసు శాసన సభా ప్రవేశమునకు ఒడంబడినదిగనుక, మార్చినెల అనుకూలము కాదనియు, డిసెంబరులో ఈ చిక్కు లేదనియు చెప్పిరి. ౪౫ ఏండ్లనుండికూడ కాంగ్రెసు వార్షికసమావేశము డిసెంబరులోనే జరుగుచుండెను. ఇటీవల లక్నో కాంగ్రెసు మాత్రము మార్చిలో జరిగెను. [౨] కాంగ్రెసువారు పెట్టిన రాష్ట్రముల యొక్క పేర్లలో కొన్ని మార్పులు ఆమోదించబడెను. ఇంతవరకు మధ్యరాష్ట్ర మరాఠీ యనబడునది ఇప్పుడు నాగపూరు రాష్ట్రమని పిలువబడుటకు ఆమోదింపబడెను. సంయుక్త రాష్ట్రమును "హుభాయి హింద్" అని వ్యవహరించవలెనని ఆరాష్ట్ర ప్రతినిధి చేసిన సూచనను జవహర్లాలుగారు ఆమోదించిరి. మొదటఓటులో ౨౦మందిఅనుకూలురును, ౧౬మందిమాత్రమే ప్రతికూలురును ఉండిరి. కాని అవినాశలింగ చెట్టిగారు అసలరంము యొక్క అర్థము తెలిసికొనకయే చాలమంది ఓటుచేసిరనియు, కావున మరల ఓటుకుపెట్టవలెనని యు కోరిరి. జవహర్లాలుగారు మరల ఆ సూచనను ఓటుకుబెట్టగా ౨౭మంది ప్రతికూలురు, ౨౫మందిమాత్రము అనుకూలురగుటచే రెండవ వోటింగులో ఆసవరణ ప్రతిపాదనము నెగ్గలేదు. విదర్భదేశమని బీహారురాష్ట్రము యొక్క పేరు మార్పించుటకు ఆరాష్ట్ర ప్రతినిధి చేసిన ప్రయత్నమును నిష్ఫలమయ్యెను.

[౩] నియమావళినుండి రాష్ట్రీయకేంద్రముల పట్టికను తొలగించుటకును, ఇపుడుండు కేంద్రములను మార్చుటకు కార్యకారిణీ సంఘము యొక్క అనుమతిని విధిగా పొందుటకును కార్యకారిణీసంఘము గావించినతీర్మానము ఆమోదింపబడెను.

మద్రాసునుగూర్చి ఆంధ్ర తమిళ వివాదము

మద్రాసును తమ కేంద్రస్థానముగ నుంచుకొనుటకు ఆంధ్రకాంగ్రెసును, తమిళకాంగ్రెసును చేసినయత్నములను గూర్చి పాంబమూర్తి విశ్వనాదంగార్లు తెల్పిరి. కాని కార్యకారిణీ సంఘ తీర్మానమే ఆమోదించబడెను.

కాయ కష్ట నిబంధన తొలగుట

కాంగ్రెసు కమిటీలలో సభ్యులగువారు కాంగ్రెసుకొరకు కాయకష్టము చేయవలెనను నిబంధనను రద్దుపరచవలెనని అందరుఏకగ్రీవముగ నామోదించిరి. పిమ్మట సోషలిస్టు సభ్యుడగు పట్వర్ధనుగారు కాంగ్రెసుకమిటీలలో సభ్యులగువారలకు ఖద్దరునిబంధనగూడ తొలగించవలెననిరి. కాంగ్రెసుసందేశము ఖద్దరు కట్టనివానికిగూడ ప్రాకిపోయెననియు, అందుచే కాంగ్రెసుకమిటీలలో సభ్యులు, కాగోరువారందరు ఖద్దరు కట్టుకొనవలెనని విధించుట అయుక్తమనియు, ప్రస్తుతమునందు అనేకములు గలవనియు, అట్టిచోట్లవారికి ఈనిబంధన అడ్డముగనున్నదనియు పట్వర్ధనుగారి అభిప్రాయము. ఖద్దరునెక్కువ అందుచే దానిని నిర్బంధముగ నొనరించవలెనని టీకవారిమీద అన్యాయముఅని సహజానందగారు చెప్పిరి. ఖద్దరువలన చేకూరగలసిన ఫలితము లిదివరకే చేకూరెను. ఇప్పుడది లాభకరము కాకపోవుటయేగాక దీనిబలముకష్టకరముగనున్నదని కమలాదేవి ఛటోపాధ్యాయగారనిరి. ఈఆక్షేపణలకు శేఠ్ గోవిందదాసు ఆచార్యకృపాలినీ, జయరాందాసుగార్లు జవాబిచ్చుచు ఖద్దరునుండక పోయినచో కాంగ్రెసు ఇన్ని పన్ను ఖద్దరునుపట్టుకొని ప్రాకులాడినదంతయు బుగ్గిలోకలిసిపోవుననియు, కాంగ్రెసువారలకు కాంగ్రెసులో చేరనివారలకుగల భేదమును గ్రామస్థులకు ఖద్దరే తెల్పుచున్నదనియు, ఖద్దరు కట్టుకొనుట గ్రామములలో రాటములను త్రిప్పు గ్రామస్థులకు ఆదాయము కలిగించుటయేయనియు, ఈనిర్బంధమైనను కఠినముల సభ్యులకాలేదనియు, కాంగ్రెసుకమిటీలలో సభ్యులైనవారలకుమాత్రమే గలదనియు చెప్పిరి. తుదకు ఖద్దరునిబంధన తొలగించవలెనను ప్రతిపాదన ఓడెను.

ఈ గవర్నమెంటు వారు విషయనిర్ణయ సభవారు ఆమోదించిన తీర్మానములన్నింటిని, యుద్ధములో పాల్గొనరాదను తీర్మానముదప్ప, మహాసభలో ప్రతిపాదించవచ్చునని ఆమోదించబడెను. రాత్రి ౧౧ గంటలకు సభ లేచెను.

* * * *

మంత్రిపదవీ స్వీకరణపై దీర్ఘచర్చ

క్రొత్త రాజ్యాంగము క్రింద మంత్రిపదవుల స్వీకరించవచ్చునా కూడదాయను విషయమై కార్యకారిణీ సంఘమువారు గావించిన తీర్మానమును గూర్చి ౧౦ ఏప్రిలునాడు మధ్యాహ్నము విషయ నిర్ణయ సభలో నాలుగు గంటలకాలమున్న, ౧౧ ఏప్రిల్ నాడు ౧౦ గంటల కాలమున్న దీర్ఘచర్చజరిగెను. చర్చలో ౩౨ మంది సభ్యులు పాల్గొనిరి. సోషలిస్టులవి అయిదు సవరణలుగాక ఇతరులవి మరినాలుగు సవరణలు ఇందులో బాబూరాజేంద్ర ప్రసాదుగారు మూలనిర్ణయమును ఉపపాదించి నపిమ్మట ఉపపాదించుటతో మొదటిరోజు సమయముగిసెను. రెండవరోజు చర్చలు జరిగెను. సేట్ గోవిందదాసుగారు మంత్రిపదవీ స్వీకారసమస్యను ఇప్పుడు వదలివేసినను, రాష్ట్రీయశాసనసభలకు ఎన్నికలు జరుగుటకు పూర్వము అఖిలభారత కాంగ్రెసు సంఘమువారు నిర్ణయము గావింపవలెనని సవరణద్వారా సూచించిరి. చర్చలన్నియు జరిగిన తర్వాత రెండవరోజు ఓటింగులో ఈ సూచన ౭ ఓట్లతో ఓడెను. రాజేంద్రప్రసాదు గారు ఉపపాదించిన మూలతీర్మానములో ఇపుడు పార్లమెంటువారు చేసిన నూతన రాజ్యాంగము నిరాకరింపబడుటయు, క్రొత్తరాజ్యాంగమును భారతీయులకు యిష్టనుసారముగాని యేర్పరచుటకు ప్రజల ప్రతినిధులతో గూడిన మండలి నేర్పరచుటయు గలవు. కానీ అమృతలాల్ సేట్ గారు అనుమండలిలో సంస్థాన ప్రజల ప్రతినిధులుగూడ నుండవలెనని సూచన చేసిరి. ఇదియు మఱుసటిరోజు వోటింగులో ౭౮-౩౪ ఓట్లవారతో ఓడెను. పార్లమెంటరీ బోర్డును రద్దుచేయరాదని అవినాశలింగంచెట్టిగారు సవరణ సూచించిరి. కాని రెండవరోజు ఓటును పెట్టవలసిన అవసరములేకయే చెట్టిగారు ఆ సవరణను ఉపసంహరించుకొనిరి. ఇక్కె మొదటిరోజు శాసనసభా ప్రవేశమునే నిషేధించు ఉద్దేశ్యముతో బాలకృష్ణశర్మగారు చేసిన సూచనయు మరునాడు ఓటింగులో రెండు అనుకూలములైన ఓట్లతో ఓడెను. సోషలిస్టు పక్ష సభ్యులలో సంపూర్ణానందుగారును, కమలాదేవిఛటోపాధ్యాయ గారును ప్రతిపాదించిన సవరణల అర్థము ఒకటే. మంత్రి పదవులను స్వీకరించుట ఫలికిరాదు అనియే వాటిభావము. ఇందు మరునాడు సంపూర్ణానందు గారిది ౪౫-౮౦ ఓట్లవారితోను కమలాదేవిది ౪౪-౮౩ ఓట్లవారితోను ఓడెను. తుదకు బాబు రాజేంద్ర ప్రసాదుగారు ఉపపాదించిన మూలతీర్మానము ౮౫-౫౫ ఓట్లతో విజయముపందెను. ఓటుకు చాలామంది తటస్థులుగనుండిరి.

జవహర్లాలుగారి అభిప్రాయము

రెండవరోజు ఈచర్చముగ్గులో పండిత జవహర్లాలుగారు లేచి మంత్రిపదవీ స్వీకారవిషయము ఇపుడు చేయవచ్చునా కూడదాయనునది అప్రధానమైన విషయమునియు, కావున దానికై ఒకరిసదుద్దేశ్యముల నొకరు శంకించుకొని కాంగ్రెసులో చీలికలు కల్పించరాదనియు, శాంతముగా పరిష్కరించవలెననియు చెప్పిరి. ఈ సమస్య విషయమై తన అభిప్రాయముచెప్పుచు, ఈ విషయమునగల రెండు దృక్పథములను సంస్కరణములను వాంఛించు దృక్పథమునియు, విప్లవముతో సమానముగు మార్పునుకోరు దృక్పథమనియు పేర్కొనవచ్చుననిరి. "సంపూర్ణ స్వాతంత్ర్యమేమనలక్ష్యమైనచో,...... సంస్కరణవాంఛను స్పష్టిచేయు మఱో సెఖరిషజలయందు వ్యాసంచనందున ప్రయత్నించుట అవసరము. పదవుల నంగీకరించవలయునను వాదమున సంస్కరణల వాంఛనిగూఢమైయుండె." అనిరి. ఈ విధముగ తన అభిప్రాయమిట్లు నిశ్చితమయ్యెను "ఈ సభవారు ఎట్టినిర్ణయము గావించినను కాంగ్రెసువారియందుసంపూర్ణ ఐకమత్యము వ్యాపించు విధమున పనిచేయుటకు నేను సంసిద్ధుడను." అని జవహర్లాలుగారు నొక్కి చెప్పిరి.

మొదటిరోజు ఈ మంత్రి పదవులనుగూర్చిన తీర్మానము ప్రారంభించుటకుముందు అబిసీనియాపై సామ్రాజ్యవాద జాపు తీర్మానము ఆమోదించబడెను.

మంచిరాల బలోతాదారుల కడగండ్లు

ప్రతిఫలము లేకున్నను దెబ్బలుతిని పట్వారికి వెట్టి చేయవలసి వచ్చుట

తాలూకాదారుతో మొఱ పట్వారికి మొఱగోక్

ఆత్రాపుబల్దా జిల్లా, గర్బీ తాలూకాలోని మంచిరాల గ్రామపు బలోతాదారులు ఈ క్రింది విధముగా అవ్వలు తాలూకుదారు గారి వద్ద దరఖాస్తుద్వారా మొరపెట్టుకొనిరి:—

అయ్యా,

మేమీ క్రింది సంగతులను తమతో వచవిచేసికొని కష్టములతొలగించుటకై మొరపెట్టుకొనుచున్నాము తమరు శ్రద్ధచేసి మాకు న్యాయము చేయుదురని కోరుచున్నాము.

౧. సర్కారిజితీవారు పరమకారుణ్య హృదయముతో వెట్టిచాకిరి చేయకవద్దని మహా ప్రభువుగారి ఫర్మానమునరించి గష్టీ జారీచేసియున్నారు. దానిప్రకారము, హరా చేయు ఆధికారులు, బలోతాదారుతోగాని, తదితర పనివాండ్రతోగాని ప్రతిఫలము యియ్యకుండా వెట్టిచాకిరి చేయించుకొనగూడదని శాసింపబడినది. [గష్తీ మోతెమదు సర్కారు నిమార్ ౫౯ తా॥ ౩౦ అబాను ౧౩౪౨ ఫ. గష్తీనిమార్ ౭ తా॥ ౬ ఇస్ఫందారు ౧౩౪౬ ఫ మహాకిమే మోతెమదీ సర్కారు ఆలీ నేనే మార్గజారీ] అట్టివారితో ఏనైన పనితీసుకున్నపక్షమున వారికి బలోతాయిదారు ఉన్నదిగదాయని అనుకోకుండా వారికే ముందుగానే ప్రతిఫలము ఇచ్చి పనిచేయించుకోవలసినదని గట్టిఆజ్ఞకలదు.

పైవిధమున స్పష్టమగు ఆజ్ఞలు ఉండినప్పటికిని మా గ్రామపు పట్వారీ, ఈక్రింద దస్కత్ చేసిన పేదలమగు మాచేసిన జాలము చేయుచున్నాడు దెబ్బలుకొట్టిమాతోసుమాఅనవాండ్రతోను బలవంతముగా అనేకవిధములయిన వెట్టిపనులు చేయించుచున్నాడు. ఇట్టిపనులు చేసినందుకు నకపైసఅయినా మాకు యిప్పించుచు ౨౫ అర్జి దెహాస్తు ౧౩౪౭ ఫసలి ఆదివారము నాడు మంగలి సలసూరాలను యెర్రెమ్మతో బలవంతముగా యింటికి సున్నము కొట్టించుకున్నాడు. ఈపని మంగలవాళ్లు చేయవలసినది కానేకాదు. మాతో చేయించుచున్న వెట్టిపనుల తప్సీలు:—

౧. పాత్రలను, కంచములు కడిగించుట, ౨. మాటలు ముగ్గులు పోయించుట, ౩ ఇండ్లను సున్నము వేయించుట, ౪ండి విసరించుట చట్నీలు నూరించుట మొ॥ యిట్టివే ఇంకా అనేకపనులు మాతో పైనచెప్పిన పట్వారీ ప్రతిఫలము యియ్యకుండా చేయించుచున్నాడు. చేయమంటిమా దెబ్బలుకొట్టి నిదపుంశా బలాత్కారముగా పనిచేయించును. బూనుకట్టినట్టి మాపైన విపరీతముగా జులుము చేయుట యేకాక, సర్కారి ఉద్యోగులు గ్రామముకువచ్చినప్పుడు వారిని ప్రోత్సహించి ప్రతిఫలమియ్యకుండావారిపనులుకూడా చేయించుచున్నాడు. పేదసాదలమగు మేము ఈపని మూలముగా చాల కష్టములపాలయినాము. మాపొట్టకు మేము కూడు సంపాదించుకునే వీలులేకుండా దారిద్ర్యదశ అనుభవించుచున్నాము. ఈకారణముకలన మాదుఃఖస్థితిని వినుపించి తమవలన న్యాయము పొందగలమనుఆశతో తమసన్నిధికి వచ్చినాము. సర్కారువారి సహాయమును కోరియున్నాము.

౨. మరియొకసంగతి ఏమనగా ఎంతకాలపూర్వము జరిపిన ఈ పట్వారికి షికాయతుపైన మొఅత లిహాజ్ అయియుండెను. కాని అతనికి బోధ కలుగలేదు. మరల ఎప్పటికివలెనే నిర్బంధవిధానమును అమలుపరచుచున్నాడు.

కనుకనే ప్రార్థన ఏమనగా, మాయీ మొరను ఆలకించి, విచారణచేసి, పట్వారీబారి నుండి తప్పించుటకై తగిన హుకుములు జారీ చేయింపగలరు. అతనికి తగిన శిక్ష విధింపగలరు. ముందిట్టిదౌర్జన్యములు చేయకుండునట్లును, పేదసాదలమగు మేము సుఖముగాను నెమ్మదిగాను కాలముగడపుచు సర్కారువారి ఆయురారోగ్యములకై భగవంతుని ప్రార్థన చేయుచుండుటకు వీలగునట్లు ఏర్పాటులు చేయ కోరుచున్నాము.

ఈదరఖాస్తు మునసాన్న తహసీల్దారుకిచ్చిరి

* * * *

అవ్వల్ తాలూకుదారుగారు ఈబలోతాదారుల దరఖాస్తులోని మొరను సాదరముగా విని పట్వారీని వెంటనే మొఅత్తల్ చేసినారనియు, విచారణచేసి రిపోర్టు చేయవలసినదని తహసీల్దారుగారికి హుకుము పంపినారనియు తెలియుచున్నది.

నోరులేని ఈ పేదల మొరను శ్రద్ధతోవిని వెంటనే పట్వారికి శాస్తిచేసినందుకు అవ్వల్ తాలుకుదారుగారు పొగడదగియున్నారు. వీరి పద్ధతి ఇతర అధికారులకు ఆదర్శప్రాయము.

హంప విరూపాక్ష స్వామివారి నైజాం సంచారము

పైస్వామివారి సంస్థాన కార్యదర్శిగారిట్లు తెల్పుచున్నారు:—

శ్రీ జగద్గురు హంపీవిరూపాక్ష సంస్థానములో వైశాఖ శుద్ధ ౩ లు శ్రీవేదభాష్యకర్త శ్రీజగద్గురు విద్యారణ్యస్వాములవారి ఆరాధనయున్న, శు॥ ౪ లు శ్రీమహాయోగి ఆరాధనయున్న, శు॥ ౫ లు శ్రీ జగద్గురు శంకరాచార్యులవారి జయంతియున్న జరుగగలవు. శిష్యులందరువచ్చి తీర్థప్రసాదమును స్వీకరించి పోగలరు. జయంతిచేసుకొని నైజాము సంచారమునకు శ్రీవారు వెళ్లగలరు.

వరంగల్లులో విద్యుద్దీపములు

విద్యుద్దీపముల తీగ మట్టెవాడలో వరంగల్లు స్టేషనునుండి ఈద్గాహారకు పెట్టబడినది. హనుమకొండలో ఈపని కొంతకాలము జరిగియుండెను. కాని యిప్పుడు ఆగిపోయినది. మట్టెవాడలో ఇటీవల దీపముల ప్రారంభోత్సవముకూడా జరిగినదని తెలిసినది. [ము. ద.]

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

Vol. 10. | **Monday 20—4—1936** | **No. 94**

మంత్రిపదవులను స్వీకరించవచ్చునా, కూడదా యను సమస్యనుగూర్చి తమ అభిప్రాయమును చెప్పుచు జవహర్లాలుగారు, అది "అప్రధాన" సమస్యయనిరి. "కాని దాని నిర్ణయముచేయుటలో రెండు ప్రశ్నలును రెండు సంప్రదాయికమైన సిద్ధాంతములను దెల్పునను గుర్తింపవలెను. మంత్రిపదవులను స్వీకరించుట "బ్రిటిషు సామ్రాజ్యతత్త్వముయొక్క దయా దాక్షిణ్యములకు లోబడి చిన్నచిన్న సంస్కరణములకై యత్నించుట"యనియు, మంత్రిపదవులను దూరముగనుంచుట, "విప్లవపమానములను మార్పులకై యత్నించుట"యనియు చెప్పెరి. "సంపూర్ణముగ అద్భుతము ప్రస్తుత పరిస్థితులు మారవలెనని కాంగ్రెసు కోరుచున్నది. ఘోషించుచున్న భారతదేశములో, విప్లవ సమానమైన మార్పులకును, సంచలనమునకును అవకాశముగల ఈ ప్రపంచములో, మనము మనకర్తవ్యమును, మనచారిత్రిక లక్ష్యమును మరచి, విప్రయోజనముపై కదలక మెదలక యుండవలెనా? మనలో కొందరు అలసి విశ్రాంతిని కోరుచున్నారో, భారతీయ జనసామాన్యము, తమ శోకమునకు అనేక కారణములను, మానవమాత్రము ముఖ్యావసరములను మహాశక్తిపై తప్పని సరియగు లక్ష్యమును సాధించుటకు ప్రేరించుచుండె, మన నాయకత్వమును అనుసరింతురని ఆశకొనగలమా?"

"క్రొత్త రాజ్యాంగ శాసనముపై మండిపడి, అందులో రాజ్యాంగము నంతయు సంపూర్ణముగ నిరాకరించినతర్వాత, ఆ విధానమును అమలుపరచుటతో మన కేమాత్రముగాని సంబంధము ఉండరాదనియు, మనము సాధ్యమైనంతవరకు మరము అవిధానము ప్రకారము జరుగకుండ నాటవలెననియు చెంబనే తోచు సర్వముల కాదా? అధికారమును మంత్రిపదవులను ఈశాసనములోని షరతులప్రకారము స్వీకరించుట దాని నిరాకరణను తెలపవున్నట్టోయగును. ఆ దినే మనవిధానమనే మోసించుకొన్నవారమగుదుము."

"జాతీయ గౌరవమును, ఆత్మ గౌరవమును ఇట్టి స్థితి సహించజాలవు. ఏలనన ఇట్టి యాచించుట సామ్రాజ్యతత్త్వముచే ప్రయోగింపబడు కఠిన నిర్బంధ విధానమునకు కొండగా మనము తోడ్పడుటయే యగును. ఈకఠిన నిర్బంధ విధానమునందును, ప్రజాపీడనమందును మనము భాగస్థులమగుదుము .. .. ప్రజాప్రభుత్వముగల దేశములలోనే అధికారము లేని స్వతను పొందుట హానికరము, మనహోయుంపులను చీలదీసి వేరుగా ఇతరులకు అక్కడపెట్టబడిన అధికారములును, తాకట్టుపెట్టబడిన ప్రభుత్వమును లక్షణములుగగలిగి, మన ప్రతిపక్షులు చేసిన నియమనిబంధనలకు లొంగకీయు ప్రజాధికార సిద్ధాంతవిరుద్ధమగు రాజ్యాంగవిధానముక్రింద మరీ అన్యాయము"

మంత్రిపదవి స్వీకారమువలన వచ్చేలాభము తక్కువ, నష్టము లెక్కువయని జవహర్లాలుగారనిరి. నష్టము లెక్కువకాని క్రొత్త రాజ్యాంగమును మోసించియుండనే యుండజాలమనిరి. మంత్రిపదవీ స్వీకారముచే ముఖ్య విషయములను మాని, రాజీలు, సాంఘిక వివాదములు మున్నగు చిన్నవిషయములలో తల దూర్చుచేసికొనవలసివచ్చునని.

శాసనసభలలో కాంగ్రెసు పక్ష సభ్యులు ఎక్కువగా నున్నపుడే మంత్రిపదవీ స్వీకార

సంస్థానములను జమీందారీలను గూర్చి జవహర్లాలుగారి అభిప్రాయము

ప్రశ్న ఉదయించునది. కాంగ్రెసు పక్షసభ్యులసంఖ్య ఎక్కువగ నున్నపుడు ఉండు బలము మంత్రిపదవీ స్వీకారమువలన ఎక్కువ కాజాలదు సంఖ్య తక్కువగానున్నచో మంత్రిపదవీ స్వీకారప్రశ్నయే ఉదయించదు. ఇతరపక్షములతో మనసిద్ధాంతములకు వ్యతిరేకము లేని విషయములలో కలిసిపనిచేయవచ్చును కాంగ్రెసువారు మంత్రిపదవులను పొందుటలో తప్పులేదుగాని, అట్టి ఇతరులపై ఆధారపడి మంత్రిపదవులను స్వీకరించుటకంటె ఉపద్రవకరమేదియులేదు.

మంత్రిపదవులను స్వీకరించెదమని ముందుగా తెలిపి ఎన్నికలలో జరిగిన ఎక్కువ జయముకలుగనను వాదమును ఖండించుచు, అట్లు ముందుగా తెల్పుటవలన మంత్రిపదవీ స్వీకారముచే పొందుదగిన లాభములను పంచుకొనుటకై ఆశపడి ఇతరులు కాంగ్రెసుతో చేరవచ్చునుగాని, అది కాంగ్రెసు కోరదగనంత విశ్వాసిని ఓటర్లను లేనిపోని ఆశలుపెట్టి మోసగించినదేగాని ఓటర్లు మంత్రిపదవి స్వీకారమును వినిఓట్లు ఇవ్వజాలరనిరి.

ఇరి శాసనసభలకేక్కి ఏమిచేయవలెనో చెప్పుచు, "కొట్టి, ఒకవంక శాసనసభలలో ఉపన్యాసములచే మన కార్యక్రమ మాపోదించుటను ఒప్పుడికరీంచుచు, ఇంకొకవంక మనకు సాధ్యమైనపుడెల్ల క్రొత్త రాజ్యాంగమును సాగనీయకుండచేసి, సామ్రాజ్య తృష్ణగలవారిచే నేర్పరచబడిన ఈసంస్థలను అంతమొందించుటకై యత్నించవలెను" అని జవహర్లాలుగారు చెప్పిరి.

తుదకు జవహర్లాలుగారి అభిప్రాయములో "స్వాతంత్ర్యమునకై చేయు పోరాటము యొక్క భారము జనసామాన్యముపై పడవలెను. కొట్టి ముఖ్యముగా మనము చేయగల వికరమైన పరిమంతియు శాసనసభల వెలుపలనే గలదు. బలముశక్తి జనసామాన్యమునుండియు, వారలలో పనిచేయుటవల్లను, వారలను ఒకటిగ చేరదీసి సంఘటనము చేయుటవల్లను పొందగలము."

తర్వాత జవహర్లాలుగారు శాసన సభలలో కాంగ్రెసువక్తలు చేయుపనిని ఇప్పటివలె కొంచెమెక్కువ తక్కువగా స్వతంత్రిమగు పార్లమెంటరీ గోష్ఠులకు వదలక కాంగ్రెసు కార్యకారిణీసంఘముయొక్క వశమందేయుంచుట మంచిదని చెప్పిరి దానివల్ల కాంగ్రెసు పొత్తులో ఒకటి శాసనసభలో కాంగ్రెసువాదుల తీరు ఒకటిఉండకక లిసియుండునని. అంతేకాక శాసన సభలలో కాంగ్రెసువారు చేసినపనులను అప్పటికప్పుడు విమర్శ చేయుచు, ప్రజాభిప్రాయముయొక్క ఒత్తిడికి కాంగ్రెసుపక్షసభ్యుల వైఖరి మారునుంటొట్లు చేయుటకు అవకాశమిమ్మట కేర్పాటుచేయ దగునని సూచించిరి.

యుద్ధము

రాష్ట్రీయశాసనసభలకు ఎన్నికలు రాబోవు సంవత్సర ప్రారంభమందే జరుగునని కొందరు చెప్పుచున్నారు. "కాని ఈ ఎన్నికలు ఇంకొ ఎక్కువకాలము జరుగకుండ యుండవచ్చును లేక అసలే జరుగకుండయుండవచ్చును. క్రొత్త శాసనము దానికర్త మగు అంగాకారములో పడిపోవచ్చును. . . . మనప్రభువులు ప్రకటితలను, కార్యక్రమములను తలక్రిందులచేయుటకు యుద్ధసూచనలు సిద్ధముగా నున్నవి." అయినను మనము వానిని నమ్మకొనియుండజాలము. ఈఉపద్రవములు వచ్చినపుడు మనము తేక ఏర్పాటు చేసికొనవలసియుండును. ఫెడరేషన్ ఇప్పట్లో రానేరాదని అందరును తలచుచున్నారనియు, రాష్ట్రీయ శాసనసభలలో క్రొత్తరాజ్యాంగమును సాగనుండజేసి ఫెడరేషనును ఎండవలెనని పండితుడు హెచ్చరించెను. యుద్ధమువచ్చినతర్వాత భారతీయులు తమకు తగిన రాజ్యాంగ నిర్మాణమునుగూర్చి ఆలోచించుకొనవచ్చుననిరి.

సంస్థానములు, జమీందారీలు

ఆరాజ్యాంగము ఏమైనను సరే, "భారతీయ సంస్థానములకు భూస్వాములకను, నిరంకుశమైన ఏకచ్ఛత్రాధిపత్యములుగనుండుటకు గలహక్కును ఇంకను ఉంచుటకు ఎంతమాత్రముగాని అంగీకరించజాలను. వాటి ఆయుః పరిమితిని దాటి అవి బ్రతికినవి. అందుకు విదేశీయ ప్రభుత్వము తోడ్పడినది. నిర్వహకాధికారములకుగాని జమీందారీపద్ధతికిగాని భావికాలమున స్థానములేదు. స్వతంత్రమైన భారతమాత తన బిడ్డలకెరులు దాస్యములో నుండుటయు, మానవుడైనంతమాత్రాన ఉండవలసిన హక్కులు కలిగియుండక పోవుటయు సహించజాలదు. తన శరీరమును ఏ అవయవమును ఆ అవయవముగా కోయుటకును అంగీకరించజాలదు. మనము ఏదైతే మానవభోగ్యములైన, రాజకీయ, సాంఘిక, లేక ఆర్థికహక్కులనుకోరుచున్నామో, సంస్థాన ప్రజలకును అట్టి హక్కులనే కోరుచున్నాము.

భారతదేశములో బ్రిటిషుప్రభుత్వముచే పౌరజనుల స్వాతంత్ర్యము భయంకరముగ అణచబడుటనుగూర్చి నేనింతకుముందు చెప్పియుంటిని. కాని సంస్థానములలో విషయములు అంతకంటె అధ్వాన్నముగనున్నవి. నిజముగా ఈ సంస్థానములకు తోడుగా నిలిచియున్నది బ్రిటిషు సామ్రాజ్యమని మన మెరుగుదుము. కాని మన సోదరులను మన దేశీయులే అవిధముగ్గ భయంకరముగ అణచివేయుటజూచి సంతాపముకలుగుచున్నది. సంస్థానాధిపతులును, వారి మంత్రులును ఏమి చాట్లుపడినను, చేసినను అది అధికముగా ఫాసిస్టు వైఖరికి ఏమ త్రమువిన్నముకాకుండా ఉన్నది పోయిన కొలది సంవత్సరములలో వారు చేసినదంతయు మన జాతీయాశయములను ఉద్రేకముతో ఎదిరించుటయే. మంచి అభివృద్ధిలోనున్నవని తలచబడు సంస్థానములు కాంగ్రెసుసంస్థను నిషేధించుచున్నవి, మన జాతీయపతాకమును అగౌరవపరచుచున్నవి, పత్రికలనణచి వేయుటకు క్రొత్తశాసనములను చేయుచున్నవి. ఇక అభివృద్ధియందు వెనుకబడిన్నకు మొరటు స్థితిలోనున్న సంస్థానముల సంగతి ఏమని చెప్పవలెను"

సాంఘిక పరిష్కారము

సాంఘిక పరిష్కారమునుగూర్చి చెప్పుచు స్వాతంత్ర్యము లభించినదేగాని ఆసమస్య పరిష్కారము కాదనియు, ఆసమస్య బ్రిటిషు సామ్రాజ్యతత్త్వచే బ్రిటిషు సామ్రాజ్యము స్థిరముగనుండుటకై కల్పించబడినదనియు, బ్రిటిషు సామ్రాజ్యమునుండి భారతదేశము తొలగినప్పుడు ఆసమస్యయే ఉండదనియు చెప్పిరి. అదియుగాక మధ్య తరగతులలోను, అంతకు పైతరగతులలోను జనులు అధికారపదవులకై ఆశించువారికి ఈసమస్య ఉత్పన్నమనియు జనసామాన్యమునకు అట్టి ఆశలేదుగనుక, వారలను ఏమతస్థులైనను బాధించు ఆర్థికసమస్య యొకటేగనుక వారలలో ఈసాంఘికసమస్య లేదనియు, మధ్యతరగతికి చెందినవారి నాయకత్వము పోయి కాంగ్రెసుజనసామాన్యముయొక్క ఆర్థికసమస్యలకు ప్రాముఖ్యతనిచ్చి వారలనుండి శక్తిని పొందునప్పుడు ఇట్టి సాంఘికసమస్యలు తగ్గుననియు — జవహర్లాలుగారు చెప్పిరి. కొందరు ఈసాంఘిక విభేద నాయకులగు హిందువులు లేక ముసల్మానులు లేక ఇతరులు జాతీయోద్యమమునకు విరోధులై బ్రిటిషు సామ్రాజ్యతత్త్వమునకు అండయైనిలిచి తుచ్ఛకృత్యములకేసియుండిరనియు, వారితో కాంగ్రెసు ఎంతమాత్రము సహకారము చేయజాలదనియు చెప్పిరి. ఆర్థిక సమస్యకే ప్రధానముగగల జనసామాన్యముయొక్క సహకారము తప్పక స్వీకరించవలెనదనిరి. కాని ఈలోగా బ్రిటిషు ప్రభుత్వమువారి సాంఘిక పరిష్కారముచే బెంగాలు ప్రజలకు గలిగిన కష్టములను తొలగించుటకు పలువిధముల యత్నించబడునని.

జనసామాన్యముతో సంబంధము

కాంగ్రెసులోనుండు అనేక నాయకులకు జనసామాన్యముతో సంబంధమున్నను, కాంగ్రెసుసంస్థకు ఆ సంబంధము లేకున్నదనియు, అఖిలభారత చరఖాసంఘము, హరిజన సేవక సమితి, గ్రామ పరిశ్రమలసంఘము వీటిలో జనసామాన్యముతోనున్నను — ఇవి రాజకీయ సంస్థలు కావందున రాజకీయముగ జనసామాన్యమునకును కాంగ్రెసుకును సంబంధములేదనియు, దానిని కల్పించవలయుననియు జవహర్లాలుగారు సూచించుచు రష్యాలో ఇట్లున్నదని చెప్పిరి. ఇందుకు రైతులసంఘములను, కార్మికసంఘములను కాంగ్రెసే ఏర్పరచి వాటిని కాంగ్రెసుకు అనుబంధములుగ నుంచవలెననియు, ఇప్పుడున్న రైతు, కార్మికసంఘములను కూడ గుర్తించవలెననియు, ఆవిధమగు సంఘములతో సంబంధములైన సంఘములయినా నదియూ పండితుడు సూచించెను. ఇట్టి సంఘములు మున్నగువాటి నేర్పరచి వాటిని కాంగ్రెసుకు చేర్చియుంచుట మంచిదనిరి.

ఇంకా ఉంది.

Printed and Published by B. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy.